# ప్రజా దివాన్

TGTEL/25/A0827

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com



**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...



సంపుటి : 3 సంచిక : 228 | సోమవారం 10-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-


## కామన్వెల్త్ పతక విజేతలతో..



2లో

## ప్లెక్సీ వివాదం..

**బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ**



శివ్వంపేట: బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత మాధవరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారంలో ఆదివారం బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో వివాదం రాజుకుంది. పోలీసులు ఫ్లెక్సీలు తొలగించి సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం తమపై దాడి చేశారని ఇరు వర్గాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పరస్పరం పోలీసులను ఫిర్యాదు చేశారు.



## పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి కేసీఆర్..

### కుటుంబ సభ్యులకు పరామర్శ

**కేసీఆర్ భావోద్వేగం**

- నల్లబెల్లిలో మాజీ సీఎం కేసీఆర్ పర్యటన
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మకు హాజరు
- కుటుంబసభ్యులను పరామర్శించిన కేసీఆర్
- సుదర్శన్‌రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కేసీఆర్
- "అత్యంత సాదాసీదా జీవితం గడిపారు" అంటూ భావోద్వేగం
- కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా
- పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం
- కుటుంబసభ్యులకు చెక్కు అందజేసిన కేసీఆర్
- కేసీఆర్ రాకతో భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు
- నివాసం వద్ద స్వల్ప తోపులాట
- రంగంలోకి దిగిన పోలీసులు.. కేసీఆర్ కాన్వాయ్‌ను లోపలికి తరలింపు



వరంగల్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ (ఖజ=) వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. సుదర్శన్ అత్యంత సాదాసీదా జీవితం గడిపారన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయం చెక్కును కుటుంబసభ్యులకు కేసీఆర్ అందజేశారు.

కేసీఆర్ రాక నేపథ్యంలో నల్లబెల్లికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద కార్యకర్తలు కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. పోలసులు రంగంలోకి దిగి కేసీఆర్ కాన్వాయ్‌ను సుదర్శన్‌రెడ్డి నివాసం లోపలికి తీసుకెళ్లారు.

## ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైమే ప్రధాన సవాళ్లు: డీజీపీ సీవీ ఆనంద్



వరంగల్: తెలంగాణలో మావోయిజం దాదాపు పూర్తిగా కనుమరుగైందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. మావోయిస్టు బాధిత కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఆదివారం వరంగల్‌లో పర్యటించిన ఆయన.. ఐపీఎస్‌గా తన ప్రస్థానం ఈ జిల్లాలోనే ప్రారంభమైదని చెప్పారు. ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైమ్ ప్రధాన సవాళ్లుగా మారాయన్నారు. సైబర్ నేరాలతో ప్రజలు భారీగా డబ్బు నష్టపోతున్నారని తెలిపారు. ఆన్‌లైన్‌లో అధిక లాభాల ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 533 మందితో తైక్వాండో ప్రదర్శన..

### గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు



గచ్చిబౌలి: గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 'తైక్వాండో లెసన్' ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. ఎంజేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, సుమన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 9 ఏళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల వృద్ధుల వరకు మొత్తం 533 మంది పాల్గొని, 35 నిమిషాల పాటు వివిధ విన్యాసాలు ప్రదర్శించారు. గతంలో 302 మందితో చేసిన ప్రదర్శనను.. తాజాగా అధిగమించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు పరిశీలకుడు స్వప్నిల్ నిర్వాహకులకు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

# స్వర్ణాంధ్ర కోసం సంకల్పం



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- దేశ నిర్మాణంలో పౌరుల భాగస్వామ్యం కీలకం
- ఆదివాసీల అభివృద్ధికి ఐదు అంశాల ప్రణాళిక
- అరకు కాఫీని గ్లోబల్ బ్రాండ్‌గా మారుస్తాం
- గిరిజన ప్రాంతాల్లో రూ.1000 కోట్లతో రహదారులు
- సురక్షిత తాగునీరు, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం
- 60 వేల మందికి లబ్ధి చేకూరేలా ఎంఓయూలు
- నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ అవకాశాలు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం




దేశానికి, రాష్ట్రానికి విజన్ ఉన్నట్లే ప్రతీ పౌరుడికి ప్రత్యేక విజన్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. 2047 స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**ఆదివాసీల సమగ్రాభివృద్ధి**

ప్రకృతిని ఆరాధిస్తూ జీవించే గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27.39 లక్షల మంది గిరిజనుల అభివృద్ధికై రూ.4,764 కోట్లు కేటాయించామని తెలిపారు. 2,336 గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

**అరకు కాఫీకి గ్లోబల్ గుర్తింపు**

అరకు కాఫీని అంతర్జాతీయ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పోడు వ్యవసాయం స్థానంలో ఆర్గానిక్ పంటలు పండించేలా గిరిజనులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.

**ఐదు కీలక అంశాల ప్రణాళిక**

రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి కల్పన అనే ఐదు అంశాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు.

2లో

### ప్రకాశం బ్యారేజ్ వద్ద గోదావరి

## జలాలను పరిశీలించిన సీఎం

- పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 17.52 టీఎంసీల నీటి తరలింపు
- ప్రకాశం బ్యారేజ్ పై కొద్దిసేపు కాన్వాయ్ నిలిపి సీఎం పరిశీలన
- కాలువల ద్వారా పంటలకు 7,158 క్యూసెక్కుల నీరు విడుదల
- వర్షాభావ పరిస్థితుల్లో పంటలకు జీవం పోస్తున్న గోదావరి జలాలు
- సమర్థ నీటి నిర్వహణతో సాగునీటి ఇబ్బందులు అధిగమించాలని ఆదేశం



2లో

## మెడికో ప్రియాంక మృతి..

### ధ్రువీకరించిన కిమ్స్ వైద్యులు



2లో

- బాధితురాలు: ప్రియాంక (GSL కాలేజీలో డెర్మటాలజీ పీజీ విద్యార్థిని).
- స్వస్థలం: ఏక్లాస్‌పూర్ (జోగులాంబ గద్వాల జిల్లా); కుటుంబం హైదరాబాద్‌లో నివాసం.
- సంఘటన: రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్ వద్ద మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు కారుతో బైక్‌ను మూడుసార్లు బలంగా ఢీకొట్టారు.

## బాలినేని కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం: దామచర్ల జనార్ధన్ కౌంటర్



2లో

ఒంగోలు: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పై కరపత్రాలు ముద్రిస్తే పుస్తకాలు సరిపోవని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. కూటమిలో విభేదాలు సృష్టించేలా ఆయన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## కమలంలో కాక్రోచ్ కలవరం!

రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు. రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. వాటిని ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. యువత పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు– మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల ఉద్యమంలో అదే కనిపించింది.

ఆరెస్సెస్ కూడా గత కొంత కాలంగా కేంద్ర పెద్దల పోకడల పట్ల సంతృప్తిగా లేదన్న ప్రచారం ఉంది. బొద్దింకల ఉద్యమం, ఆ తర్వాత బిహార్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన అసెంబ్లీ స్థానాన్ని ఉప ఎన్నికల్లో కోల్పోయిన తర్వాత ఆరెస్సెస్ పెద్దలు తమ అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం మొదలెట్టారు. చర్చకు మరో రూపమే నిరసన అని, ప్రజాస్వామ్యంలో అది చట్టబద్ధమని, సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళనలు పుట్టుకొస్తాయని, ఎన్నికల్లో విజయాలే నాయకత్వానికి నిదర్శనం కాదని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు మోదీని దృష్టిలో పెట్టుకొని చేసినవే అన్న అభిప్రాయం ఏర్పడింది.

జంతర్ మంతర్ ఉద్యమం తర్వాత మోదీ కొంత డల్‌గా కనిపిస్తున్నారు. తాజా పరిణామాలు తొలి ఎదురుదెబ్బగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నుంచి మోదీకి అనూహ్య మద్దతు లభించింది. వారిద్దరూ మోదీని ఆకాశానికెత్తారు. మోతాదుకు మించి ప్రధానిని పొగిడారన్న అభిప్రాయం కూడా ఉంది. మోదీ బలంగా ఉన్నప్పుడు చంద్రబాబు 2019లో ఆయనతో గొడవ పెట్టుకున్నారని, ఇప్పుడు మోదీ బలహీనపడుతున్నప్పుడు అవసరానికి మించి నెత్తిన పెట్టుకుంటున్నారన్న అభిప్రాయం టీడీపీ నాయకుల్లోనే ఉంది.

తాము ప్రెషర్ గ్రూపుగా పనిచేస్తామని కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ప్రకటించడం శుభపరిణామం. రాజకీయాల్లో బురద పూసుకొనేవారు ఉంటారు కనుక ఆ బురదను కడిగే వాళ్లూ ఉండాలి. మన దేశంలో అంతో ఇంతో ప్రజాదరణ పొందిన వాళ్లు విజిల్ బ్లోయర్ పాత్ర ఎంచుకోకుండా రాజకీయాల్లోకి వెళ్లి కనుమరుగవుతున్నారు. అందుకే ఒత్తిడి తీసుకురాగలిగిన ప్రెషర్ గ్రూపు అవసరం.

మన దేశంలో ఏ ఒక్క వ్యవస్థ కూడా స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఇంకా చెప్పాలంటే వాటిని పనిచేయనివ్వడం లేదు. పై వాళ్ల ఆదేశాలకు అనుగుణంగా వ్యవస్థలు నడుచుకుంటున్నాయి. సీజేపీ రూపంలో ఇప్పుడు మన దేశంలో జవాబుదారీతనం కోసం ప్రారంభమైన ఉద్యమం అలా చల్లబడి పోకూడదని కోరుకుందాం.

జాతీయ రాజకీయాలలో బాహుబలిగా ఎదిగి, 2029 ఎన్నికల్లో కూడా మెజారిటీ సాధించి నాలుగో పర్యాయం ప్రధానమంత్రిగా కొనసాగాలని తలపోస్తున్న నరేంద్ర మోదీ ప్రభ మసకబారుతోందా? గతంలో రైతులు నెలల తరబడి ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలకు ఏమాత్రం చలించని ప్రధాని మోదీ, నీట్ ప్రశ్నపత్రం లీకేజ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో జరిగిన ఉద్యమానికి తలొంచారా? ఎన్నికల్లో వరుస విజయాలు సాధించడమే నాయకత్వానికి నిదర్శనం కాదని ప్రధాని మోదీని దృష్టిలో ఉంచుకొనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించారా? అని ప్రశ్నించుకుంటే 'అవును' అనే సమాధానం వస్తోంది. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమంలో నిజానికి లక్షల సంఖ్యలో విద్యార్థులు పాల్గొనలేదు. ఆ ఉద్యమంలో పాల్గొన్న వారి సంఖ్య పది వేలకు మించి ఉండదని ఒక అంచనా. అంతకు మించిన సంఖ్యలో రైతులు చేపట్టిన ఉద్యమానికి ప్రధాని మోదీ ఎందుకు దిగి రాలేదు? అంటే కారణం లేకపోలేదు. రైతు ఉద్యమంలో కేవలం పంజాబ్, హరియాణాకు చెందిన రైతులే ఎక్కువగా పాల్గొన్నారు. వారి ఉద్యమానికి సంఘీభావంగా ఇతర రాష్ట్రాల రైతులు ఉద్యమ బాట పట్టలేదు. విద్యార్థులు చేపట్టిన ఉద్యమం అలా కాదు. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల్లో ఎంత మంది పాల్గొన్నారనే దానికంటే... సదరు ఉద్యమానికి మద్దతుగా అనేక రాష్ట్రాలలో, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో విద్యార్థులు రోడ్డెక్కడం కీలకం! బహుశా ఈ పరిణామం ప్రధాని మోదీ ఒక మెట్టు దిగి వచ్చేలా చేసి ఉంటుంది. జెన్--జీ ఉద్యమాల వల్ల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ప్రభుత్వాలు మారిపోయాయి. ఇప్పుడా దేశాలలో జెన్--జీ ప్రభావం కనిపిస్తోందా? అంటే అది వేరే విషయం! మన దేశంలో కూడా జెన్--జీ ఉద్యమాలు ప్రభుత్వాలను మార్చగలవా? అంటే ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. అయితే... దేశ ప్రజలలో, ముఖ్యంగా యువతలో అశాంతి, అసహనం నెలకొన్న విషయాన్ని జంతర్ మంతర్ ఉద్యమం ప్రస్ఫుటం చేసింది. ఈ కారణంగానే క్షేత్రస్థాయి పరిస్థితులను గమనించిన ప్రధానమంత్రి మోదీ రాజీకి దిగి వచ్చి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించి ఉంటారు.

**ఊహించని విస్తరణ**

నిజానికి విద్యార్థుల ఉద్యమాన్ని బీజేపీ పెద్దలు ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. ఫలితంగా ఉద్యమం విస్తరించింది. నరేంద్ర మోదీ వంటి బలమైన నాయకుడు ఇలాంటి ఉద్యమాలకు తలొగ్గుతారని ఎవరూ ఊహించలేదు. అయితే, రాజకీయ పరిశీలకుల అంచనాలకు భిన్నంగా ప్రధాని మోదీ విద్యార్థుల డిమాండ్లకు ఓకే చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కూడా మొదటిసారిగా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వద్ద గంటల తరబడి ఆందోళన చేశారు. చివరికి వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వ్యాన్‌లలో తరలించవలసి వచ్చింది. ఈ సంఘటనతో రాహుల్ గాంధీలో ఫైటర్ ఉన్నాడన్న భావన రాజకీయ పరిశీలకులలో ఏర్పడింది. రాజకీయ పార్టీలే కాదు-- ఇతర వ్యవస్థలు కూడా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమాన్ని ప్రారంభంలో సీరియస్‌గా తీసుకోలేదు. అయితే, జంతర్ మంతర్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల తర్వాత ఆయా వ్యవస్థలు, ఆ వ్యవస్థల్లోని ప్రముఖులు గొంతులు సవరించుకున్నారు. ప్రముఖుల స్వరాలు మారాయి అనే దానికంటే ఆయా వ్యవస్థలు ఉలిక్కిపడ్డాయనడం సబబుగా ఉంటుంది. రాజకీయ పార్టీలు, న్యాయ వ్యవస్థతో పాటు మీడియాపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్న దాఖలాలు కొంత కాలంగా కనిపిస్తున్నాయి. తమకు జవాబుదారీతనం కావాలని ఈ దేశ యువత, ముఖ్యంగా విద్యార్థులు కోరుకుంటున్నారని ఆయా వ్యవస్థలు మొదటిసారిగా గుర్తించాయి. రాజ్యాంగ పరమైన రక్షణలో ఉన్న న్యాయ వ్యవస్థ కూడా పరిస్థితి తీవ్రతను గుర్తించాల్సి రావడం ముదావహం. విద్యార్థులు రాళ్లు రువ్వినా ప్రభుత్వం బల ప్రయోగం చేయరాదని సుప్రీం కోర్టు సూచించడం ఇటీవలి కాలంలో యువత సాధించిన విజయంగా పేర్కొనవచ్చు. న్యాయ వ్యవస్థ సైతం దిద్దుబాటు చర్యలు చేపట్టిన నేపథ్యంలో రాజకీయమే శ్వాసగా ఎదిగిన ప్రధానమంత్రి మోదీ మాత్రం పరిస్థితులను ఆకళింపు చేసుకోకుండా ఉంటారా? పరిస్థితులు అనువుగా లేనప్పుడు ఒక అడుగు వెనక్కు తగ్గడం ఓటమిని అంగీకరించడం కాదు. అదొక యుద్ధ నీతి! అందుకే విద్యార్థుల విషయంలో ప్రధాని మోదీ వెనక్కు తగ్గారు. ఈ చర్య ద్వారా తన ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత విస్తరించకుండా కట్టడి ప్రయత్నాలకు ఆయన శ్రీకారం చుట్టారని భావించవచ్చు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడంలో విజయం సాధిస్తూ వచ్చిన ప్రధాని మోదీ అదే మార్గంలో యువతను కట్టడి చేయలేమని గుర్తించినట్టున్నారు.

**భిన్న అనుభవం...**

రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖులకు అనేక బలహీనతలు ఉంటాయి. ఆ బలహీనతలను ఉపయోగించుకొని వారందరినీ బీజేపీ పెద్దలు కట్టడి చేస్తూ వచ్చారు. ఈ కారణంగానే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అనేక గొంతులు మూగబోయాయి. అధికారానికి ఎదురొడ్డి పోరాడలేకపోయాయి. యువత, ముఖ్యంగా విద్యార్థుల పరిస్థితి వేరు. పోరాడితే పోయేది ఏమీ లేదు-- మహా అయితే సంకెళ్లు పోతాయి అన్నట్టుగా యువత ధోరణి ఉంటుంది. బొద్దింకల రూపంలో జరిగిన ఉద్యమంలో అదే కనిపించింది. ప్రభుత్వాలలో నిరంకుశ పోకడలు పొడసూపినప్పుడు ఏదో ఒక రూపంలో ఆందోళనలు పుట్టుకొస్తాయి.

# కామన్వెల్త్ పతక విజేతలతో..

కామన్వెల్త్ క్రీడల పతక విజేతలు ప్రధాని నరేంద్ర మోదీని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించిన ప్రధాని.. వారి ఆట తీరును ప్రశంసించారు. అనంతరం ఈ భేటీకి సంబంధించిన ఓ సెల్ఫీ వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.

కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించిన బాక్సర్ సాక్షి చౌదరి.. ప్రధాని మోదీ, మిగతా క్రీడాకారులతో ఈ సెల్ఫీ వీడియో తీశారు. "కామన్వెల్త్ క్రీడల పతక విజేతలందరినీ ప్రధాని ఆహ్వానించారు. అందుకు మేం గర్వపడుతున్నాం. ఆయన్ను కలవడం చాలా సంతోషంగా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. "జో ఖేలేగా.. వో ఖిలేగా.. (ఎవరైతే ఆటలాడతారో.. వారు ఎదుగుతారు). ఎల్లప్పుడూ భారత్‌కు మద్దతు తెలపండి" అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ తమ అద్భుతమైన ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచారని, వారి విజయం ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తుందని పేర్కొంటూ మరో పోస్ట్ పెట్టారు.

ఇటీవల గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భారత్ మొత్తం 39 పతకాలు సాధించింది. మెడల్స్ పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. భారత్ గెలిచిన 13 స్వర్ణాల్లో బాక్సింగ్ నుంచే ఏడు ఉండటం విశేషం.

# ఆర్జీకర్ ఘటన.. మరోసారి దర్యాప్తునకు సీఎం ఆదేశం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై మరోసారి దర్యాప్తునకు ఆదేశించినట్లు బెంగాల్ సీఎం సువేందు అధికారి ప్రకటించారు. మృతురాలి తల్లి, ప్రస్తుత భాజపా ఎమ్మెల్యే రత్న దేబ్‌నాథ్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులు తమ విధి నిర్వహణలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.

"ఈ కేసులో కొత్తగా దర్యాప్తు జరపాలని కోరుతూ రత్న దేబ్‌నాథ్ నాకు లేఖ రాశారు. ఈ క్రమంలోనే సీఎస్‌తోపాటు నిపుణుల బృందంతో విస్తృత చర్చల అనంతరం.. మరోసారి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశాను" అని సీఎం సువేందు పేర్కొన్నారు. అదేవిధంగా బాధితురాలి అంత్యక్రియల నిర్వహణలో జరిగిన లోపాలపై కూడా ప్రత్యేక దర్యాప్తునకు ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి బాధ్యులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు, ఈ ఘటనకు నేటితో రెండేళ్లు పూర్తి కాగా.. బాధితురాలికి నివాళిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

**మమతా బెనర్జీ కారుపై దాడి**

2024 ఆగస్టులో కోల్‌కతాలోని ఆర్జీకర్ వైద్యకళాశాల– ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. కోల్‌కతాలోని సియాల్దా కోర్టు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధరించి.. జీవిత ఖైదు విధించింది. ఈ ఘటన అరుదైన కేసు పరిధిలోకి రాదని, మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని తెలిపింది.

# దిగొచ్చిన ఝార్ఖండ్ సర్కార్.. ముగ్గురు JPSC సభ్యులు రాజీనామా




ఝార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపిస్తూ నిరుద్యోగులు చేపట్టిన నిరసనలు తీవ్రరూపం దాల్చడంతో ప్రభుత్వం దిగొచ్చింది. ఆరోపణలు వచ్చిన ఆ మూడు పరీక్షలు రద్దు చేస్తామని ప్రకటించింది. ఆయా పరీక్షల్లో అవకతవకలపై సీఐడీ, ఈడీ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ క్రమంలోనే జేపీఎస్సీ ముగ్గురు సభ్యులు కూడా రాజీనామా చేశారు. వీరి రాజీనామాను గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆమోదించినట్లు లోక్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.

పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్ ఆరోపణలతో ముగ్గురు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులకు సీఐడీ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలోనే వారి పదవులకు రాజీనామా చేశారు. వీరిని సీఐడీ అధికారులు ఆగస్టు 10 నుంచి విచారించేదుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో 19 మందిని అరెస్టు చేసిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆందోళనల నేపథ్యంలో జులై 22న రాజీనామా చేసిన కమిషన్ ఛైర్‌పర్సన్ ఎల్ ఖియాంగ్టేను పోలీసులు ఇప్పటివరకు నాలుగు సార్లు విచారించారు. ఇదిలాఉంటే, ఆందోళనకారులతో చర్చలు జరిపిన ప్రభుత్వం.. వారి డిమాండ్లతో అనేక అంశాలపై సానుకూలంగా స్పందించింది. విచారణను సీబీఐకు అప్పగించాలన్న డిమాండ్‌పై స్పష్టత ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు తమ ఆందోళనలు కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.

# 12 ఏళ్ల బాలికపై అత్యాచారం.. ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం



12 ఏళ్ల బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన కేసులో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉత్తర్‌ప్రదేశ్ లోని బులంద్‌షహర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు చోలా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ జదౌన్‌కు చెందిన మోనుగా పోలీసులు గుర్తించారు.

అధికారుల వివరాల ప్రకారం.. స్థానిక గులాఢీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. వారిని ఆపేందుకు ప్రయత్నించగా విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పోలీసులూ ఎదురుకాల్పులు జరపడంతో మోను తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న రెండో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.

గాయాలపాలైన మోనును ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాల్పుల్లో ఎస్‌ఐ సందీప్ కుమార్, కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ గాయపడ్డారు. ఆగస్టు 1న జరిగిన బాలిక అత్యాచారం, హత్య కేసులో మోను ప్రధాన నిందితుడు. ఇటీవల అతడి ఆచూకీ కోసం రూ.50 వేల రివార్డు ప్రకటించారు.

# స్వర్ణాంధ్ర కోసం సంకల్పం

మొదటిపేజీ తరువాయి

జీవో నెంబరు 3 సమస్యపై ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రూ.250 కోట్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు.

**నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలు**

గిరిజన యువత కోసం 1.5 లక్షల మందికి నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు. ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. 19 ఎంఓయూల ద్వారా 60 వేల మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యం**

ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గ్రీన్ పాస్‌పోర్ట్ ద్వారా పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సమాజం కోసం పనిచేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు.

**ఉత్పత్తుల పరిశీలన**

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి మహిళలను అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ వద్ద గోదావరి

# జలాలను పరిశీలించిన సీఎం

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, ఆగస్టు 09 (సదా మీకోసం):**
ప్రకాశం బ్యారేజ్ లో గోదావరి నీటి పరవళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో బ్యారేజ్ పై తన వాహన కాన్వాయ్ నిలిపి, నిండు కుండలా ఉన్న బ్యారేజ్ ను తిలకించారు. గోదావరి నీటితో బ్యారేజ్ ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తోందని సీఎం అన్నారు. పట్టిసీమ ద్వారా ఈ సీజన్ లో ఇప్పటివరకు 17.52 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తరలించినట్లు అధికారులు వివరించారు.

**డెల్టా పంటలకు నీటి విడుదల**

పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా సమృద్ధిగా గోదావరి జలాలు వస్తున్న నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి దిగువన వివిధ కాలువల ద్వారా డెల్టాలోని పంటలకు నీటిని విడుదల చేస్తున్నట్లు సీఎం తెలిపారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి 3,928 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువ నుంచి 3,115 క్యూసెక్కులు, గుంటూరు చానల్ నుంచి 115 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

**వర్షాభావంలో జీవధారగా పట్టిసీమ**

డెల్టా నీటి సరఫరా కోసం మొత్తం కాలువలకు 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఎల్ నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో పట్టిసీమ నీరు పంటలకు ఎంతో మేలు చేస్తుందని, రైతులకు జీవం పోస్తోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**అధికారులకు సీఎం సూచనలు**

సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని విధాలా శ్రమించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాల వల్ల గోదావరి నది నుంచి ఇప్పటివరకు 521 టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్లు అధికారులు వెల్లడించారు.

# మెడికో ప్రియాంక మృతి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాజమహేంద్రవరం ఘటనలో తీవ్రంగా గాయపడిన వైద్య విద్యార్థిని ప్రియాంక మృతిచెందారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందినట్లు సికింద్రాబాద్ కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. ఆదివారం మధ్యాహ్నం 3.25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్లు వెల్లడించారు. కిమ్స్‌లో ఉన్న ప్రియాంక మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించనున్నారు. రాజమహేంద్రవరం పోలీసులు, ప్రియాంక తండ్రి వెంకటేశ్ వచ్చిన తర్వాత పోస్టుమార్టం నిర్వహించనున్నారు.

ప్రియాంక స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్‌పూర్. ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఆమె.. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ప్రియాంక ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థి ఉమేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.

**మెడికో ప్రియాంక కేసులో కీలక ఆధారాలు సేకరించాం: ఎస్పీ**

రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆండ్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి బైక్‌ను ఢీకొట్టారు. తరువాత మరో రెండుసార్లు బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు.

**ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం**

మెడికో ప్రియాంక మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. నిర్లక్ష్యంతో కారు నడిపిన నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని చెప్పారు. ఈ మేరకు పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రియాంక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం చెప్పారు.

# బాలినేని కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం: దామచర్ల జనార్ధన్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

తనపై బాలినేని విమర్శల నేపథ్యంలో దామచర్ల స్పందిస్తూ మీడియా సమావేశం నిర్వహించి కౌంటర్ ఇచ్చారు.

**'నేనే రాజు.. నేనే మంత్రి' అనే రీతిలో దామచర్ల.. మాజీ మంత్రి బాలినేని విమర్శలు**

"అమావాస్యకు ఓసారి బాలినేని ఒంగోలు వస్తారు. ఆయన కూటమిలో ఉన్నారని మౌనంగా ఉన్నాం. నాపై బాలినేని అనుచరుడు మురళి కరపత్రాలు వేశారు. ఆయనే కరపత్రాలు వేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. బాలినేనిపై కరపత్రాలు ముద్రిస్తే పుస్తకాలు కూడా సరిపోవు. గత ప్రభుత్వంలో మాపై 79 కేసులు పెట్టించారు. బాలినేని పార్టీ మారారు కాబట్టి సరిపోయింది.. లేకుంటే తండ్రీకుమారులను లోపల వేసేవాళ్లం. గత ప్రభుత్వంలో చేసినట్లు రౌడీయిజం చేస్తామంటే కుదరదు. జనసేనను అడ్డుపెట్టుకుని వైకాపా నేతలకు పనిచేస్తున్నారు.

బార్ షాపులు సిండికేట్ చేసి తండ్రీకుమారులు రూ.కోట్లు వసూలు చేశారు. చేసిన అక్రమాలపై ప్రమాణం చేసేందుకు బాలినేని కాణిపాకం వస్తారా? నేను ఎలాంటివాడినో ప్రజలకు తెలుసు కనుకే 34వేల మెజారిటీ ఇచ్చారు. తలకిందులుగా తపస్సు చేసినా బాలినేనికి ఆ మెజారిటీ రాదు. ప్రభుత్వ భూముల్లో ఆయన వియ్యంకుడి విల్లాలున్నాయి. ఆ భూమిని వెంగముక్కలపాలెం ప్రజలకు కమ్యూనిటీ హాల్ కింద ఇస్తాం" అని దామచర్ల జనార్ధన్ అన్నారు.

ప్రజా దివాన్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక



# పీపుల్స్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

## ఉచిత వైద్య పరీక్షలు ఉచిత మందులు పంపిణీ చేసిన డాక్టర్ శంకర్















ముస్తాబాద్/ ఆగస్టు 9 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల హాస్పిటల్ లో డాక్టర్ చింతోజి శంకర్ ఎంబీబీఎస్, డి జి ఓ ఉస్మానియా, ఎఫ్ సి జి పి, డి, జి, ఈ, ఎస్, జర్మనీ డాక్టర్ రాజారాం, బి ఎ ఎం ఎస్ ఉస్మానియా డాక్టర్ అఖిల, ఎంబిబిఎస్, ఎంఎస్, అబ్సతేత్రిక్స్, గైనకాలజీ, డాక్టర్ తేజస్వి, కే, బి ఎంబీబీఎస్ ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ అర్చన ఎంబీబీఎస్,డి ఎఫ్ ఎం, డాక్టర్ అశ్విన్ కుమార్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ జనరల్ సర్జన్ 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారని వీరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కొరకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో ఉండే విధంగా పీపుల్స్ హాస్పిటల్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా దాదాపు 350 మంది వివిధ రోగాలకు సంబంధించిన ప్రజలు సేవలను వినియోగించుకున్నారని ఈ శిబిరంలో డాక్టర్ రాహుల్ సాయి ఎంబీబీఎస్, పీజీ డీసీసీ, క్లినికల్, కార్డిలజిస్ట్, గుండెపోటు గుండె నొప్పి రక్తపోటు అన్ని రకాల ఉండే సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు ఉచితంగా ఎక్రే,ఈసీజీ, టుడీకో, రక్త పరీక్షలు ఉచితంగా మందులు అందజేయడం డాక్టర్ శ్రీకాంత్ బుర్ర ఎంఎస్, ఎం సి హెచ్ ఉస్మానియా మూత్రాశయం క్యాన్సర్ ఆపరేషన్ యురేటర్ లో రాళు మరియు కిడ్నీలో రాళ్లను తొలగించుట మూత్ర నాళాలను సరి చేయుట వ్యాధులను అన్ని రకాల మూత్ర సంబంధిత వ్యాధులకు చికిత్స అందజేయడం జరుగుతుందని అలాగే డాక్టర్ ఎం నిరోషా ఎంబీబీఎస్, ఎండి జనరల్ మెడిసిన్ డి ఎం న్యూరాలజీ , గోల్డ్ మెడలిస్ట్, నరాలు మెదడు వెన్నుముక సంబంధిత వ్యాధులు, తలనొప్పి పక్షవాతం, ఫిట్స్, తిమ్మిర్లు మరియు అన్ని రకాల నొప్పులకు వైద్య పరీక్షలు నిర్వహించి నయం చేయబడును, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ కే బాలకిషన్, ఎంబీబీఎస్ డివో ఉస్మానియా సి సి డి ఎం డాక్టర్ పి మాధవి, ఎంబీబీఎస్, డివో ఉస్మానియా డి ఎన్ బి, సమగ్ర కంటి పరీక్షలకు చికిత్స కళ్ళు ఎర్రబారడం నీళ్లు కారడం శు క్లాల రెటీనా పరీక్షలు మధుమేహం వలన వచ్చే కంటి సమస్యలు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అలాగే డాక్టర్ బాలకృష్ణ ఎమ్మెస్ , ఈ ఎన్ టి సర్జన్ చెవి ముక్కు గొంతు, వినికిడి లోపం చెవి పోటు చెవిలో చీము కారడం తరచు జలుబు శ్వాసకోశ ఇబ్బందులు నిద్రలో గురక పెట్టడం రెండు సంవత్సరాల లోపు పిల్లలకు మూగ వినికిడి సమస్యలకు చెవి ముక్కు గొంతు ఆపరేషన్ చేయబడునని డాక్టర్ బాలకృష్ణ అన్నారు మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోని పీపుల్స్ హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత శిబిరానికి వచ్చిన ప్రజలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేయడం జరిగిందని పీపుల్స్ హాస్పిటల్ లో ప్రతి ఆదివారం పైన పేర్కొనబడిన డాక్టర్స్ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బృందం డాక్టర్ శంకర్ డాక్టర్ రాజారం డాక్టర్ అఖిల డాక్టర్ రాహుల్ డాక్టర్ నిరోషా డాక్టర్ బాలకిషన్ డాక్టర్ మాధవి డాక్టర్ బాలకృష్ణ పలు ప్రాంతాల నుంచి రోగులు గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

# రాజుల కాలం నాటి భారీ సొరంగం..
# లోపల నిధి ఉందా? నాంపల్లిలో ఆసక్తికర రహస్యం!

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 09

ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతను సంతరించుకుంటుంది. ఆ భూమి దేవుడు తిరిగిన ప్రాంతం. దీంతో అనువణువునా పురాతన ఆనవాళ్లు బయటకు వస్తున్నాయి. ఎక్కడ లేని విధంగా భారీ సొరంగం ఇప్పటికి ఇక్కడ స్పష్టంగా కనబడుతుంది. ఈ సొరంగ మార్గమే ఒక మహా అద్భుతం అని అందులో నిధి ఉందని ప్రచారం కూడా సాగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దేవస్థాన అనుబంధ ఆలయం నాంపల్లిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొలువై ఉంది. ఈ స్వామివారు స్వయంభు ఎత్తైన కొండపైన స్వామి వారు దర్శనమిస్తారు. ఈ ఆలయానికి సుమారుగా 80 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని చరిత్రకారులు చెబుతున్నారు. అయితే రాజ నరేంద్రుడి కాలంలోనే రాజ రాజ నరేంద్రుడు ఈ కొండపైన తపస్సు ఆనవాళ్లు ఉన్నాయి. ఈ కొండ నుంచి రాజన్న గర్భగుడి వరకు ఏడు కిలోమీటర్లకు పైగా సొరంగ మార్గం ఉంది. అయితే 9 మంది సిద్దులు ఇక్కడ తపస్సు చేసుకునేవారని, తరువాత సొరంగ మార్గం ద్వారా రాజన్న ఆలయ గర్భగుడికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించేవారు అని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఇప్పటికీ ఆ సొరంగ మార్గం చెక్కుచెదరలేదు. భారీ సైజులో సొరంగ మార్గం ఉంది. పెద్దపెద్ద బండరాళ్ల మధ్య నుంచి ఈ సొరంగ మార్గం స్వామి వారి సన్నిధి వరకు ఉంది. అయితే రాజుల పాలనలో ఈ సొరంగ మార్గంలో కూడా జీవించారని ఆనవాళ్లు ఉన్నాయి. అయితే ఈ సొరంగ మార్గంలో ఏదో ఒక మహా అద్భుతం దాగి ఉందని ప్రచారం సాగుతుంది. అయితే గతంలో చాలామంది సొరంగ మార్గంలోనికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు.కానీ చిమ్మ చీకటి భారీ శబ్దాల కారణంగా భయంతో వెనక్కి వచ్చారు. అదేవిధంగా ఈ సొరంగ మార్గం పైన వివిధ రకాల పరిశోధనలు జరిగాయి కానీ ఎంత లోతు ఉందో తేల్చలేకపోయారు. లోనికి వెళ్లేందుకు సాహసం చేయలేకపోయారు. ఇప్పటికి చాలామంది భక్తులు నరసింహ స్వామిని దర్శించుకున్న తర్వాత ఈ సొరంగ మార్గాన్ని వీక్షిస్తారు. ఇప్పటికి సుమారుగా 200 మీటర్ల వరకు పైనుంచి సొరంగ మార్గం కనబడుతుంది. అయితే సొరంగ మార్గంలో ఏముంది అనే విషయాన్ని మాత్రం బయట ప్రపంచానికి తెలియట్లేదు. ఆధ్యాత్మికత సంతరించుకున్న ఈ ప్రాంతంలో ఏదో ఒక మహా అద్భుతం దాగి ఉందని భక్తుల అపార నమ్మకం ఈ క్రమంలో గతంలో గుప్త నిధుల ముఠా కూడా ఈ సొరంగ మార్గం పైన కన్నువేసింది. కానీ భారీ సొరంగం ఉండడంతో లోనికి వెళ్లే అవకాశం లేకపోవడంతో తవ్వలేకపోయారు. మొత్తానికి ఈ సొరంగ మార్గంలో ఏముందో ప్రభుత్వమే అధ్యయనం



చేసి భక్తులకు వివరించాలని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ సొరంగ మార్గం ద్వారానే సిద్ధులు రాజన్న ఆలయానికి వెళ్లేవారని పురోహితులు చెబుతున్నారు. ఎక్కడ లేని విధంగా ఈ సొరంగ మార్గం ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉన్నదని అంటున్నారు. చాలామంది లోనికి వెళ్లేందుకు ప్రయత్నం చేసిన భయంతో వెనక్కి తిరిగి వచ్చారని అంటున్నారు. ఈ సొరంగ మార్గం నుంచి అనేక కథనాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇప్పటికి ఈ సొరంగా మార్గం సురక్షితంగా ఉందని తెలుపుతున్నారు. రాజుల కాలంలో ఇందులో ఏదైనా దాచిపెట్టే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తానికి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

# శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: చైర్మన్




వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 09

వేములవాడ పట్టణంలోని మహాంకాళి చౌరస్తా బ్రిడ్జి వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా గుడి వద్ద భక్తులకు ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించగా, వికాస తరంగిణి వారిచే అమ్మవార్ల పారాయణం, అఖండ భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ఆషాడమాస బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగడం సంతోషకరమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగుల విష్ణు ప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# " ఖిల్లా మైసమ్మ సన్నిధిలో ప్రభుత్వ పట్టు వస్త్రాల సమర్పణ బోనాల వేడుకల్లో ఆది శ్రీనివాస్"

సికింద్రాబాద్ / ప్రజాదివాస్ ఆగస్టు 09



ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పరిధి ఎన్టీఆర్ నగర్‌లో కొలువై ఉన్న ఖిల్లా మైసమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పాటు బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు ఆలయానికి చేరుకుని సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖిల్లా మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ఆకాంక్షించిన వారు, బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించబడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రాంతి యూత్ ఆధ్వర్యంలో జోగిపేటలో మహంకాళి అమ్మవారి ఊరేగింపు

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న జోగిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య
- 11వ వార్డ్ కౌన్సిలర్ గూడెం కల్పన నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ఊరేగింపు






ప్రజాదివాస్

ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని 11 వ వార్డులో గల మహంకాళి అమ్మవారి ఊరేగింపు క్రాంతియూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఊరేగింపులు పోతురాజు విన్యాసాలతో ఘనంగా ఊరేగింపు జరిగింది ఈ యొక్క ఊరేగింపు క్లాక్ టవర్ మీదుగా గౌని నుండి పోచమ్మ తల్లి గుడి వద్దకు అంగరంగ వైభవంగా చేరుకుంది ఈ సందర్భంగా క్రాంతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారు ఊరేగింపు ఘనంగా తీశామని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లూరి శివ శేఖర్ కోరబోయిన నాగరాజు (నాని) మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు సీనియర్ క్రాంతి యూత్ సభ్యులు గుర్రం కృష్ణ ఎర్రగోల్ల మహేష్ యాదవ్ ఊస నాగరాజు బీర్ల శంకర్ గడ్డమీది సంతోష్ కడల ప్రభు అనిల్ చారి అలాగే జూనియర్ క్రాంతియూత్ సభ్యులు అందరూ పాల్గొని ఈ యొక్క ఊరేగింపు విజయవంతం చేశారు ఈ యొక్క ఊరేగింపులో కాలనీవాసులు ఆడపడుచులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం

సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ప్రజాదివాస్

నందిగామ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు నందిగామ పట్టణం గీత మందిర్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించిన ఆషాఢ మాస సారె కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సత్యసాయి కమిటీ సభ్యులు మహిళలు భక్తులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహిళలతో కలిసి సారె కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలను పరిరక్షిస్తూ వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ముఖ్యంగా మహిళలు నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు కుటుంబాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు భక్తి సేవ మానవత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు నందిగామ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యులు మహిళలు భక్తులు కూటమి నేతలు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గొడ్డలితో కొడుకును చంపబోయిన తండ్రి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

- వేధింపులు తట్టుకోలేక నిద్రపోతున్న కొడుకుపై తండ్రి దాడి
- తీవ్ర గాయాలతో వరంగల్ వీ+వీలో చికిత్స పొందుతున్న బాధితుడు
- నిందితుడిని అరెస్ట్ చేసిన చందుర్తి సీఐ కె. రవీందర్




కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 09

కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కన్న కొడుకే వేధిస్తుండటంతో తట్టుకోలేకపోయిన తండ్రి గొడ్డలితో నరికి చంపేందుకు యత్నించిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రవీందర్ వెల్లడించారు. మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు అలియాస్ రాఘవరెడ్డికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు గుడిపేట రాజేందర్ ఎలాంటి పనిపాట చేయకుండా, అప్పులు తీర్చకుండా ప్రతిరోజూ తండ్రిని కొడుతూ, తీవ్రంగా వేధిస్తుండేవాడు. ఈ క్రమంలోనే శనివారం (ఆగస్టు 8న) మధ్యాహ్నం ఫ్యాన్ విషయంలో తండ్రితో గొడవపడి రాజేందర్ దాడి చేశాడు.

కొడుకు వేధింపులతో విసిగిపోయిన తండ్రి రాఘవరెడ్డి.. "వీడు బ్రతికి ఉంటే ఎప్పటికైనా నాకు ప్రమాదమే, నన్ను చంపేస్తాడు" అని భావించాడు. అదే రోజు సాయంత్రం ఇంట్లో నిద్రపోతున్న కొడుకు రాజేందర్‌పై గొడ్డలితో తలపై, ముఖంపై తీవ్రంగా నరికాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన రాజేందర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వరంగల్ వీ+వీ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని వేగంగా విచారణ జరిపిన పోలీసులు నిందితుడు గుడిపేట రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం (ఆగస్టు 9న) నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. కేసు విచారణను వేగవంతంగా పూర్తి చేసిన కోనరావుపేట ఎస్ఐ ఖ. ప్రశాంత్ రెడ్డిని, స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# న్యాత నవీన్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ తొలిమెట్టు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చేలా యువత కృషి చేయాలి: చైర్మన్
- నాయకత్వ లక్షణాలు పెంపొందించే వేదిక యూత్ కాంగ్రెస్: న్యాత నవీన్







వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 09

వేములవాడ పట్టణంలోని నంది చౌరస్తా వద్ద నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో జాతీయ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కూడా ముందుగా యూత్ కాంగ్రెస్‌లో అహర్నిశలు శ్రమించి పెద్ద నాయకులుగా ఎదిగిన వారేనని కొనియాడారు. రాజకీయ రంగ ప్రవేశానికి యూత్ కాంగ్రెస్ అనేది ఒక తొలిమెట్టు అని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఘనవిజయం సాధించేలా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ రాజకీయ నాయకత్వాన్ని తయారు చేసే ఒక బలమైన వేదిక అని అన్నారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తూ పెద్దపీట వేస్తున్న తీరు అభినందనీయమని, వారి మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా సమస్యలపై యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంఘ స్వామి, పట్టణ అధ్యక్షురాలు తోట లహరితో పాటు పలువురు సర్పంచులు, పాల్గొన్న నాయకులకు న్యాత నవీన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నాగ మురళి, పలు మండలాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు సందెల శశి కుమార్, షేక్ ఇర్ఫాన్, బడుగు వంశీ, సంతోష్, ప్రదీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌రావుపల్లె బ్యాక్ వాటర్ వద్ద విన్యాసాలు.. భయాందోళనలో స్థానికులు

- హైదరాబాద్ నుంచి వచ్చిన 20 కార్ల కాన్వాయ్.. ప్రాణాలతో చెలగాటం
- పర్యవేక్షణ కరువైందంటూ అధికారులపై స్థానికుల ఆగ్రహం



రాజన్న సిరిసిల్ల జిల్లా తగలపల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 09

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె శివారులోని మిడ్ మానేరు బ్యాక్ వాటర్ వద్ద పర్యాటకుల ఆకతాయి తనం హద్దులు దాటింది. ప్రకృతి అందాలను తిలకించేందుకు రావలసిన పర్యాటక ప్రాంతాన్ని కొందరు ప్రమాదకర విన్యాసాలకు అడ్డాగా మార్చేశారు. హైదరాబాద్ నగరం నుండి సుమారు 20 కార్లలో గుంపుగా వచ్చిన పర్యాటకులు, బ్యాక్ వాటర్ సమీపంలో పరిమితికి మించిన వేగంతో కార్లు నడుపుతూ ప్రాణాలకు తెగించి స్టంట్లు చేశారు. ప్రకృతి ఒడిలో ప్రశాంతత కోసం వచ్చే సాధారణ పర్యాటకులు, స్థానికులు ఈ ప్రమాదకర విన్యాసాలను చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వేగంగా తిరిగే కార్లు అదుపుతప్పితే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే ప్రమాదముందని వాపోతున్నారు. ఆహ్లాదం పంచాల్సిన చోట వినోదం పేరుతో ఇలా ప్రాణాలతో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

**ప్రమాదాలు జరగకముందే స్పందించండి!**

ఈ ప్రాంతంలో పర్యాటకుల రద్దీ పెరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారుల పర్యవేక్షణ, భద్రతా చర్యలు లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను బొందపెట్టి బహిరంగంగా స్టంట్లు చేస్తున్న ఆకతాయిలపై పోలీసులు, అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక స్పందించడం కంటే, ముందే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పెట్రోలింగ్ నిర్వహించి ఇలాంటి చర్యలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆదివాసీ సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేయాలి
# కొమరం భీమ్ స్ఫూర్తితో హక్కుల సాధనకు ముందుకు సాగాలి

ప్రజాదివాస్

అశ్వారావుపేట ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రింగ్ రోడ్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రిధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా కొమరం భీమ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్ అంకిత్. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొనగా ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలు దేశానికి గొప్ప వారసత్వమని పేర్కొన్నారు అడవిని తల్లిగా భావించి ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానం ఎంతో విశిష్టమైనదని అన్నారు అడవులు కొండలు వాగులు వనరులను కాపాడటంలో ఆదివాసీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు ప్రకృతిని కాపాడుతూ తమ సంస్కృతిని తరతరాలకు అందిస్తున్న ఆదివాసీ సమాజాన్ని అభినందించారు ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు జల్ జంగల్ జమీన్ కోసం కొమరం భీమ్ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రతి కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరారు ఉన్నత విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ విద్యా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆదివాసీ యువత పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు మహిళలు విద్య ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఆదివాసీ మహిళలలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడాలని సూచించారు ఆరోగ్యంపై ప్రతి కుటుంబం ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు పిల్లలకు పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చని అన్నారు తమకు ఉన్న హక్కులు ప్రభుత్వ పథకాల గురించి ప్రతి కుటుంబం తెలుసుకోవాలని సూచించారు భూమి అటవీ హక్కులు ఉపాధి విద్య ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు రోడ్లు తాగునీరు విద్యుత్ విద్య వైద్యం వంటి సౌకర్యాలు ప్రతి గ్రామానికి అందేలా ప్రతి ఒక్కరూ మరింత కృషి చేయాలని పేర్కొన్నారు అభివృద్ధి పేరుతో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఆదివాసీ భాషలు కళలు నృత్యాలు జానపద సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు తమ సంస్కృతిని గౌరవించడంతో పాటు ఆధునిక సమాజంతో పోటీపడేలా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు ప్రకృతి సంపదను కాపాడుతూ జీవనోపాధిని మెరుగుపరుచుకునే మార్గాలను అన్వేషించాలని తెలిపారు అటవీ ఉత్పత్తులకు వినియోగించుకుంటూ యువత స్వయం



ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ సమాజం తమ హక్కుల కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చైతన్యం, విద్య, ఐక్యతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు ప్రతి ఆదివాసీ కుటుంబం ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా బలోపేతం కావాలన్నారు ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పనిచేస్తారని తెలిపారు ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు ప్రతి ఆదివాసీ కుటుంబంలో విద్య తో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే ఆధునిక అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు కొమరం భీమ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారుఆదివాసీ సమాజం ఐక్యతతో ముందుకు సాగి అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని ప్రముఖులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం ఆదివాసీ ప్రజల్లో చైతన్యం నింపడంతో పాటు విద్య ఆరోగ్యం ఉపాధి హక్కులపై కొత్త ఆలోచనలకు నాంది పలికింది...

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంధర్భంగా దమ్మపేట,అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రల్లో పాల్గొన్నా జిల్లా ఆదివాసి నాయకులు సోయం వీరభద్రం

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంధర్భంగా కోయ భాష లో మట్లాడి అలరించిన సోయం



ప్రజాదివాస్

దమ్మపేట మండలం కేంద్రం,అశ్వరావుపేట నియోజకవర్గం కేంద్రశీ లో కొ మరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ ,సోయం గంగు లు ,మద్ది రామ్‌చందర్ ల విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించి జల్- జంగిల్- జమీన్ పోరాటం గొ ప్పది అని అలాంటీ గొ ప్ప యోధులని, ఆదర్శప్రాయంగా తీసుకోవలన్నారు దమ్మపేట మండలం కేంద్రం లో కుడా ఆదివాసి యోధుడు సోయం గంగు లు విగ్రహాం ఏ ర్పాటు చే సి ఐదు ఎకరాలలో ఆదివాసులు కోసం కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించలన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క,కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే జారే ఆధినారాయణ ,మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు ,మెచ్చా నాగేశ్వరరావు ,బందారు. సూర్యనారాయణ, కొయ్యల అచ్యుత్‌రావు సర్పంచులు మోకల్ల గురుమూర్తి ,కొమరం సుశీల ఆదివాసి నాయకులు కోర్సా వెంకటేష్ ధోర, వాడే వీరస్వామి ,తధితరులు పాల్గొన్నారు

## ఝురాసంగంలో ఘనంగా మైసమ్మ తల్లి బోనాల వేడుకలు



ప్రజాదివాస్

ఝురాసంగం మండల కేంద్రంలో మైసమ్మ తల్లి బోనాల వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని, నెత్తిన బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందించారు. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ఝురాసంగం మండల ప్రజలతో పాటు గ్రామాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఉదయ్ శంకర్ పాటిల్ ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐకమత్యంతో ఉండి, గ్రామాల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల వేడుకల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొనడంతో పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# గడి లో, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా బోనాల ఉత్సవాలు
# ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ మహమ్మద్ యూనుస్

ప్రజాదివాస్

జహీరాబాద్ పరిధిలోని గడి మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా కాలనీ మొత్తం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై అలంకరించిన బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ బోనాల వేడుకలకు జహీరాబాద్ మున్సిపల్ ఛైర్మన్ మహమ్మద్ యూనుస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రాతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు తరతరాలుగా భక్తిశ్రద్ధలతో



అమ్మవారిని కొలుస్తూ బోనాల పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, జహీరాబాద్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బోనాల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ, పోతురాజుల విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మహమ్మద్ యూనుసు మాట్లాడుతూ, పండుగలు ప్రజల మధ్య సోదర భావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి సంప్రదాయ పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఛైర్మన్ తెలిపారు. బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కాలనీ ప్రజలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ లికౌన్సిలర్లు జమ్మిలోద్దీన్, అతిక్ హక్కని,అక్రమ్, నిజాముద్దీన్, జఫర్, రఫీ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, బర్కత్, శేఖర్, హినాయత్, షాబుద్దీన్, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమంతు పాలెం ప్రజలు భక్తుల ఆధ్వర్యం లో పెనుగంచిప్రోలు
# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పణ





ప్రజాదివాస్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం హనుమంతుపాలెం ప్రజలు మహిళా భక్తుల ఆధ్వర్యం లో ఆషాడ మాసం సందర్భంగా పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడం సారె సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ చుంచు రమేష్ బాబు ఆషాడం సారె సమర్పించిన హనుమంతుపాలెం ప్రజలు మహిళా భక్తులకు సాదర స్వాగతం పలికి ప్రత్యేక వసతులు కల్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా పండాలని తిరుపతమ్మ అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకొని ఆషాడ సారె సమర్పించడం జరుగిందని అన్నారు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున హనుమంతుపాలెం మహిళా భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఫారెస్ట్ గదులు!

- విలువైన భూములపై అక్రమార్కుల కన్ను
- అధికారుల పర్యవేక్షణ లోపమా.. విలువైన అటవీ భూములపై అక్రమార్కుల కన్ను ..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక





ప్రజాదివాస్
సారపాక ప్రాంతంలోని అటవీశాఖకు సంబంధించిన గదులు, పరిసర ప్రాంతాలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారుతున్నాయి. అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో అటవీశాఖ అవసరాల కోసం వినియోగించిన గదులు ప్రస్తుతం సరైన పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఉంటోందని, మందుబాబుల హడావుడి కనిపిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా ఈ ప్రాంతంలో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయనే విమర్శలు కూడా స్థానికుల నుంచి వస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

### కబ్జాదారుల కన్ను విలువైన భూములపై

సారపాక పరిసర ప్రాంతాల్లో అటవీ, రెవెన్యూ భూములు ఉన్న నేపథ్యంలో వాటిపై అక్రమ ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టకపోతే భవిష్యత్తులో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పట్టించుకునే నాథుడు లేడా

ప్రభుత్వ ఆస్తులు, అటవీశాఖకు సంబంధించిన భవనాలు, భూములను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే సారపాకలోని ఈ ప్రాంతంపై నిరంతర పర్యవేక్షణ ఎందుకు లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, ప్రభుత్వ భూముల హద్దులను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అవసరమైతే పోలీసులు, అటవీశాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి... అటవీశాఖ గదుల దుస్థితిపై విచారణ చేపడతారా ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకుంటారా అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడతారా స్థానికుల ప్రశ్నలకు అధికారుల సమాధానం ఏమిటో వేచి చూడాలి.

# ఏటూరునాగారంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- బీజేపీ గిరిజన మోర్చా ములుగు జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన సురేందర్



ప్రజాదివాస్
ఏటూరునాగారం లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు కొమురం భీమ్ విగ్రహనికి పూలమాలు వేసి భారీ ర్యాలీ తీయడం జరిగింది బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో "జల్ జంగల్ జమీన్" నినాదాలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జీవో నెంబర్.3 ను వెంటనే అమలు చేయాలని 1/70 చట్టాన్ని వెంటనే అమలు చేయాలని షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ హక్కుల కాపాడుకోవాలి రాజ్యాంగ0 లో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో నిబంధనలు అమలు చేయాలని రాజ్యాంగ0లో 342 నిబంధన ప్రకారం ఆర్టికల్ 19 (ఇ) ఏజెన్సీ సర్టిఫికెట్స్ ఇవ్వాలి అన్ని రెవిన్యూ అధికారులు వెంటనే ఇవ్వాలి ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా, కొమరం భీమ్ ఆశయాలను స్మరించుకున్నారు.జల్ జంగల్ జమీన్ నినాదాలతో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్అడవిభూమిపై హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ సమాజ అభ్యున్నతికి యువత ఐక్యంగా ముందుకు సాగాలని, ఆదివాసీ నాయకులు పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి మరియు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన సురేందర్ సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామిలు తదితరులు పాల్గొన్నవారు.

# కార్వాన్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ దర్బార్ మైసమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టు వస్త్రలు సమర్పించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ





ప్రజాదివాస్
రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు కార్వాన్ లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీ దర్బార్ మైసమ్మ అమ్మ వారి బోనాల ఉత్సవాల సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు దేవాలయం కు చేరుకోవాలని ఆలయ అర్చకులు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి మంత్రి గారిని స్వాగతించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహగారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆషాడమాసం ను పురస్కరించుకొని ముఖ్యంగా జంట నగరాలలోని ప్రజలు, భక్తులు ఎంతో వైభవంగా బోనాలు పండుగను నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారన్నారు. కార్వాన్ లోని శ్రీ దర్బార్ మైసమ్మ అమ్మవారికీ పట్టు వస్త్రాలను సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంతో సుమారు 45 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. ఈ ప్రాంతంలో దివంగత జగత్, దేవాలయం చైర్మన్ అమర్ సింగ్ గార్లతో ఎన్నో ఏండ్ల అనుబంధం ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతం తో పాటు జంట నగరాలు , తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు శ్రీ దర్బార్ మైసమ్మ అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపును మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశా వర్కర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయం చైర్మన్ శ్రీ అమర్ సింగ్, దేవాదాయ శాఖ అధికారులు చంద్రకళ, సులోచన, రెవెన్యూ శాఖ అధికారులు వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మంత్రి వెంట పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా వైఎస్ఆర్సిపి నేత లాహోరి బద్దు నాయక్ ఘన సన్మానం



ప్రజాదివాస్
జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్సీపీ నాయకులు అభిమానుల మధ్యన ఏపీ స్టేట్ ఎస్టీ సెల్ నాయకులు లాహోరీ బద్దు నాయక్ సన్మానించే కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ ప్రచార కమిటీ స్టేట్ సెక్రటరీ చోడవరపు జగదీష్ అలాగే జగ్గయ్యపేట మాజీ టౌన్ అధ్యక్షులు ఐదో వార్డు కౌన్సిలర్ శ్రీ వట్టేం మనోహర్ మరియు సురా రెడ్డి అమృత రెడ్డి అనేకమంది పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య ఈరోజు బద్దు నాయక్ సన్మానించటం జరిగినది ఈ సందర్భంగా బద్రు నాయక్ ఒక అడవి బిడ్డను సన్మానించడం చాలా గర్వంగా ఉన్నది అని ఈ కార్యక్రమం చేసినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులకు కార్యకర్తలు అందరూ కు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ 2029లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకునే వరకు విశ్రమించకుండా మేము పార్టీ కోసం కష్టపడతామని తెలియజేసుకుంటూ అందరికీ హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియజేశారు ఈ సందర్భంగా వట్టె మనోహర్ మాట్లాడుతూ గిరిజన వర్గాలకు చెందిన నాయకుడిగా బ్యాంకు ఉద్యోగిగా జగ్గయ్యపేట సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పలు సేవా కార్యక్రమాలు సేవాలాల్ కార్యక్రమాలు అన్నింటిలో చురుగ్గా పాల్గొనే బద్దు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని సన్మానించి తద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఆదివాసీలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పడం జరిగింది

# దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- మంత్రి సీతక్క చేతుల మీదుగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జారె





ప్రజాదివాస్
అశ్వారావుపేట, ఆగస్టు 9:దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం శ్రీకారం చుట్టారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

### గిరిజన విద్యార్థుల కేంద్రం వద్ద కాంపౌండ్ వాల్

గిరిజన విద్యార్థులకు ఉపయోగపడేలా గిరిజన విద్యార్థుల కేంద్రం వద్ద రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ పనులకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేశారు.

### మారప్పగూడెంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

దమ్మపేట మండలం మారప్పగూడెంలో స్వయం సహాయక సంఘాల మహిళల కమ్యూనిటీ భవన నిర్మాణ పనులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.

### నాచారంలో రూ.కోటి సీసీ రోడ్డు

నాచారం గ్రామంలో సుమారు రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేస్తున్న కృషిని వివరించారు.

### నాగుపల్లిలో అంగన్‌వాడీ భవనం

నాగుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిన్నారులకు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంతో పాటు మహిళలు, పిల్లలకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

### మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. దమ్మపేట మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. మంత్రి సీతక్క సహకారంతో నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, మండల అధికారులు, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకమైన విద్యార్థి బాజీ చికిత్స కోసం నగదు అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి సైదా



ప్రజాదివాస్
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన ప్రత్యేకమైన విద్యార్థి బాజీ మంగళగిరి ఎయిమ్స్ లో చికిత్స కోసం దాతల సహాయంతో 5000/రూ నగదు అందజేసిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బిజెపి సైదా విద్యార్థి తల్లి షహనాజ్ తోడుగా మంగళగిరి ఎయిమ్స్ లో విద్యార్థి చికిత్స పొందుతున్నారు ఇందు నిమిత్తం బిజెపి సైదా వారి ప్రోత్సాహం తో నందిగామ పెద్ద మసీదు ముతావల్లి షేక్ ఖాజా వారు ఆశీస్సులతో నమాజ్ కు వచ్చిన ముస్లిం సోదరులు 5000/ రూపాయలు నగదు బిజెపి. సైదా వారి ప్రోత్సాహంతో విధ్యార్థికి అందజేయటం జరిగింది ఈ సందర్భంగా నగదు విరాళంగా ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ సైదా

# హాయ్ చెప్పడానికి నయన్ సిద్ధం



'హాయ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది నటి నయనతార. ఆమె.. కవిన్ కలిసి నటించిన ఈ సినిమాని విష్ణు తెరకెక్కించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. కె భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు విష్ణు మాట్లాడుతూ.. "ఇదొక మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, హాస్యం మేళవింపుగా ఉంటుంది. కచ్చితంగా కుటుంబ సమేతంగా కలిసి ఆస్వాదించే చిత్రమిది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి జెన్ మార్టిన్ సంగీతమందించగా.. రాజేశ్ శుక్లా ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.




# డబ్బు సౌకర్యాన్నివ్వాలి... అహంకారాన్ని కాదు!

"గెలిచేదాకా ఆగకూడదు. గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడకూడదు" అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి వస్తున్న కొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఈ సినిమాని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్‌గా సూర్య పాత్రని పరిచయం చేస్తూ ట్రైలర్‌ని ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తించింది. 40ఏళ్ల వయసు దాటినా కలలను వదలకుండా ముందుకెళ్లే తనకి.. కొడుకుకి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్‌గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్‌కి అవసరమైన అవయవదాతను వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు కొత్త మలుపు తిరగడం.. తనకంటే వయసులో 20ఏళ్లు పెద్దవాడైన కథానాయకుడితో ప్రేమలో పడటం.. ఈ ప్రయాణాన్ని ట్రైలర్‌లో ఆకట్టుకునేలా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల మేళవింపుగా ఈ సినిమాని ముస్తాబు చేసినట్లు అర్థమవుతోంది. "మన డబ్బు, స్టేటస్.. అన్నీ మనకు సౌకర్యం ఇవ్వాలి. అహంకారం కాకూడదు", "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండి. ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అంటూ ట్రైలర్‌లో వినిపించిన డైలాగ్స్ ఆకర్షణగా నిలిచాయి.

# 'ఎపిక్' విడుదల తేదీ వచ్చేసింది.. 'రణబాలి'తో పోటీ!



హీరో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'ఎపిక్' . ఈ మూవీ థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సోషల్ మీడియాలో సినిమా పోస్టర్ షేర్ చేస్తూ పోస్ట్ పెట్టారు. "చిన్న చిన్న మూమెంట్స్‌తోనే అద్భుతమైన ప్రయాణం మొదలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 11న థియేటర్లలోకి 'ఎపిక్" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమా ఆదిత్య హాసన్ పాపులర్ వెబ్ సిరీస్ '90ం - ఎ మిడిల్ క్లాస్ బయోపిక్'కి స్పిన్-ఆఫ్‌గా తెరకెక్కింది. శివాజీ, వాసుకి.. ఆనంద్ దేవరకొండ తల్లిదండ్రులుగా వెబ్ సిరీస్‌లో చేసిన పాత్రలనే పోషిస్తున్నారు. ప్రస్తుతం 'ఎపిక్' విడుదల తేదీ ఆనంద్ సోదరుడు విజయ్ దేవరకొండ 'రణబాలి'తో ఢీకొంటోంది. దీంతో దేవరకొండ సోదరుల సినిమాలు ఒకే రోజు బాక్సాఫీస్ వద్ద పోటీపడే అవకాశం ఉంది. 'రణబాలి' హీరోయిన్ రష్మిక మందన్నా 'మైసా' షూటింగ్‌లో గాయపడిన విషయం తెలిసిందే. ఆమె 6 వారాలు విశ్రాంతి తీసుకోవాల్సి ఉండడంతో 'రణబాలి' రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. 2024లో 'గం గం గణేశా' తర్వాత ఆనంద్ దేవరకొండ నటించిన సినిమా ఇదే. 'బేబీ' తర్వాత వైష్ణవి చైతన్య నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, దీంతో ఆమె మళ్లీ స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. 'బేబీ' తర్వాత ఈ మూవీతో వీరిద్దరి జోడీ తెరపై మళ్లీ అలరించనుంది.

# మా నమ్మకాన్ని నిజం చేశాడు... కొరియన్ కనకరాజు



"అందరూ నవ్వుకోవాలనే లక్ష్యంతో... హాస్యంపైనే దృష్టిపెడుతూ 'కొరియన్ కనకరాజు' చేశాం. ప్రతి సన్నివేశాన్నీ ప్రేక్షకులు ఆస్వాదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు వరుణ్‌తేజ్. ఆయన కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కొరియన్ కనకరాజు'. రితికానాయక్ కథానాయిక. యు.వి.క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. గురువారం సాయంత్రం ప్రత్యేక ప్రదర్శనలతోనే ఈ సినిమా సందడి మొదలైంది. ప్రేక్షకుల స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఓ మంచి సినిమా చేశామనే నమ్మకం నాకు మొదట్నుంచీ ఉంది. ఎడిటింగ్ దశలోనే ఈ సినిమాని చూసిన నిర్మాత శిరీష్ 'మీరొక మంచి సినిమాతో వస్తున్నారు' అని మాకు మరింత నమ్మకాన్నిచ్చారు. మా అందరి నమ్మకాల్ని నిజం చేసిందీ చిత్రం. ఈ విజయం నాకెంతో ప్రత్యేకం. గొప్ప నటుల్నే అనుకరిస్తుంటాం. ఇందులో కూడా చాలామందిని అనుకరిస్తూ చేసిన సన్నివేశాలు ఉన్నాయి. గతంలోనూ ఇలాంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో ఉన్నాయి. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశంతో మేం ఆ సన్నివేశాల్ని చేయలేదు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మాకు కావల్సిన విజయం ఈ సినిమాతో దక్కింది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' తర్వాత ప్రేక్షకులు ఆ స్థాయిలో నవ్వుతూ సినిమాని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. "చాలా రోజుల తర్వాత మాకు ఓ పెద్ద విజయం దక్కింది. 'గమ్యం' తర్వాత థియేటర్ల దగ్గర మళ్లీ హౌస్‌ఫుల్ బోర్డులు చూసిన ఆనందం నిర్మాతలుగా మాకెంతో ప్రత్యేకం" అన్నారు నిర్మాతల్లో ఒకరైన రాజీవ్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో కథానాయిక రితికా నాయక్, నిర్మాత శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయణ.. రిలీజ్‌లో కొత్త ట్విస్ట్




రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' . ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. "నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి (నవంబర్ 8) రోజే విడుదల చేస్తాం" అని చెప్పారు

# ప్రియాంక రహస్య మిషన్

భాషతో సంబంధం లేకుండా చిత్రాల్ని ఎంచుకుంటూ, అవకాశం వచ్చినప్పుడల్లా అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హాజరవుతూ తీరిక లేకుండా గడుపుతోంది అందాల తార ప్రియాంక చోప్రా. ఈ మధ్యే 'ది బ్లఫ్' అనే యాక్షన్ చిత్రంతో అలరించిన ఆమె.. ఇప్పుడు ఓ సైన్స్ ఫిక్షన్ కథతో తెరపైకి రాబోతుంది. ప్రియాంక, హాలీవుడ్ నటుడు రస్సెల్ క్రో ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్లూషైట్'. 'స్ట్రేంజర్ థింగ్స్' ఫేమ్ నిమ్రోడ్ అంటాల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఉనికిలో లేని ఓ విమానాన్ని తిరిగి తీసుకురావడానికి చేపట్టిన ఒక రహస్య మిషన్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని, ఈ ఏడాది ఆఖర్లో చిత్రీకరణను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రియాంక.. మహేశ్ బాబుతో కలిసి 'వారణాసి' షూటింగ్‌లో ఉంది.

